అందరి అవకాశాలను మాలలు దోచుకున్నారు

మన్సూరాబాద్, జనవరి 29: షెడ్యూల్ కులాల అవకాశాలను మాలలు దోచుకున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. ఫిబ్రవరి 7న నగరంలో జరగబోయే లక్ష డప్పుల వెయ్యి గొంతులు కార్యక్రమానికి మద్దతుగా ఎల్బీనగర్‌లో ఎస్సీ వర్గీకరణపై 57 మాదిగ ఉపకులాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మందకృష్ణ మాట్లాడుతూ.. ఎస్సీల్లో 59 కులాలు ఉన్నాయని, అందులో మాదిగల శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ బాగుపడ్డది కేవలం మాలలేనన్నారు. మాలలు తమ జనాభా కంటే ఎక్కువగా రిజర్వేషన్లు పొంది లబ్దిపొందారని తెలిపారు. మాలలతో పాటు మాదిగలను దోషులుగా చిత్రీకరిస్తే సహించేదిలేదని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో ఎక్కువగా లబ్ధిపొంది బాగుపడ్డది మాలలేనని తెలుసుకోవాలన్నారు. వర్గీకరణపై దుష్ప్రచారం చేస్తే ఎవరికైనా దూరం ఉంటామన్నారు. వర్గీకరణకు అనుకూలంగా ఉండే మాల ఏ ఇతర కులాలకైనా అండగా ఉంటామన్నారు. జనాభా కంటే ఎక్కువ ప్రాధాన్యం పొందుతున్న మాలలను ఎస్సీ ల నుంచి తొలగించాలని లోకూర్ కమిటీ సూచించిందని గుర్తు చేశారు. ఫిబ్రవరి 7న నిర్వహించే కార్యక్రమానికి 57 కులాలకు చెందిన ప్రతినిధులు వచ్చినా రాకున్న సభ జరుగుతుందన్నారు. బానాల మంగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ, తెలంగాణ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర సంఘాల అధ్యక్షుడు తూర్పాటి హనుమంతు, చింతల రాజలింగం, డాక్టర్ రాజమౌళి, కొడగంటి నర్సింహ, తూర్పాటి కృష్ణ, సిరిగిరి మన్నెం, నాయకులు జోగు రాములు, ఆడాల రమేష్, తూర్పాటి యాదయ్య, ఏదుల గౌరీశంకర్, తిప్ప జనార్దన్, ఓయూ ప్రొఫెసర్ ఈశ్వర్, యాదయ్య పాల్గొన్నారు.

కుళ్లిన కూరగాయలు.. నాసిరకం భోజనం

- లోపించిన పారిశుధ్యం.. అస్తవ్యస్తంగా మరుగు దొడ్లు
- అపరిశుభ్రంగా హాస్టల్ గదులు
- సమస్యల నిలయంగా మారిన కందుకూరు గురుకులం..
- బీఎస్పీ నాయకుల పరిశీలనలో వెలుగుచూసిన నిజాలు

కందుకూరు గురుకుల హాస్టల్ పక్కన ఉన్న మురుగునీటిని పరిశీలించి.. కుళ్లిన కూరగాయలను చూస్తున్న బీఎస్పీ నాయకులు

బడంగ్‌పేట, జనవరి 29 : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న కందుకూరు గురుకులంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు బహుగుణ నాయక్ అన్నారు. ఈ గురుకులంలో ఫుడ్‌పాయిజన్ జరగగా.. బుధవారం బహుజన విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఆయన హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్‌లో ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది అధ్వానంగా ఉన్నదని, కుళ్లిన కూరగాయాలతో వంటవండి విద్యార్థులకు పెడుతున్నట్లు గుర్తించారు. ఎలుకలు, పంది కొక్కులు తింటున్న పదార్థాలను విద్యార్థులకు పెడుతున్నారని, వంట చేసిన తర్వాత పైన మూతలు పెట్టడంలేదని, విద్యార్థులకు మెనుప్రకారం భోజనం పెట్టడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, గదుల్లో ఎక్కడ కూడా పరిశుభ్రత లేదని, బాత్ రూంలకు, మరుగు దొడ్లకు డోర్ల లేవన్నారు. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోక పోవడంతోనే ఇదంతా జరుగుతున్నదని వారు తెలిపారు. హాస్టల్‌లో దుర్వాసన వెదజల్లుతుందని, హాస్టల్ ప్రహరీ పక్కనే మురికూపం ఉందని, చెరువును తలపించే విధంగా మురుగు నీరు ఉందన్నారు. కుళ్లిన ఆహార పదార్థాలను పక్కనే పడేయడంతో దుర్గంధ వాసన వస్తుందన్నారు. దీంతో హాస్టల్‌లో విద్యార్థుల పరిస్థితి దుర్భరంగా ఉందని వారు తెలిపారు. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బీఎస్పీ నాయకులు తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్‌పై దృష్టిసారించి.. . సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన భోజనం పెట్టాలని, లేకపోతే ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కారక్రమంలో బీఎస్పీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నితిన్ కిశోర్, మహేశ్వరం నియోజక వర్గం పల్లె కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీకాంత్, కొర అఖిల్ నాయక్, పవన్, చిర సాయి తేజ, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కొత్తగూడ ముదిరాజ్ సంఘం నాయకులు

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి సహకారం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, జనవరి 29 : ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పెద్దమ్మ తల్లి దేవాలయానికి స్థలం కేటాయించి, నిర్మాణం కోసం సహకరిస్తానని చెప్పారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామానికి చెందిన ముదిరాజ్‌లు గ్రామంలో పెద్దమ్మ దేవాలయ నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేవాలయం నిర్మించడానికి తన పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. అధికారులతో మాట్లాడి ప్రభుత్వ స్థలం కేటాయిస్తానని చెప్పారు. ముదిరాజ్‌లను అన్ని విధాలుగా ఆదుకోవడానికి కృషి చేస్తానని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్టల శేఖర్ ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్, యాదయ్య ముదిరాజ్, సత్తయ్య ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, సురేశ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బొక్క వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నేదునూరు మాడల్ స్కూల్‌లో విజేతకు కప్‌ను అందజేసున్న ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ

కందుకూరు, జనవరి 29 : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని నేదునూరు ప్రభుత్వ మాడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. వువ్ ఇంటర్ స్కూల్ రీ సైక్లింగ్ చాంపియన్ షిప్‌లో మాడల్ స్కూల్‌కు ద్వితీ య బహుమతి వచ్చింది. అదే విధంగా వ్యక్తిగత విభాగంలో దిలీప్ కుమార్‌కు రాష్ట్రంలో ప్రథమ బహుమతి లభించింది. దీంతో విద్యార్థులు మాడల్ స్కూల్‌లో బుధవారం విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతకు మెమోంటో అందజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల కృషితో పాఠశాల రెండవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, కముదిని, పరమేశ్, రమణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చేయూత



అనాథ విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘువీర్‌రెడ్డి, జక్కిడి మల్లారెడ్డి

మన్సూరాబాద్, జనవరి 29: ఎల్బీనగర్, చిత్రలేఅవుట్‌లోని అనాథ విద్యార్థి గృహంలో ఉంటూ ఎంబీబీఎస్ సీటు సాధించి ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దాసరి మహంకాళికి చేయూతనిచ్చేందుకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి ముందుకు వచ్చారు. నీట్‌లో 3,994వ ర్యాంకు సాధించి మంచి ర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కన్వీనర్ కోటాలో మహంకాళి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. కాలేజ్ ఫీజు కట్టేందుకు ఎంతో ఇబ్బందిపడుతున్న విషయాన్ని అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రాజేశ్ తెలుసుకున్నాడు. విషయా న్ని జక్కిడి రఘువీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి.. డాక్టర్ కోర్సు పూర్తయ్యే వరకు మొత్తం కాలేజీ ఫీజు కట్టేందుకు ముందుకు వచ్చాడు. మొదటి విడతగా రూ.40 వేల చెక్కును బుధవారం తన తండ్రి, మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డితో కలిసి అందజేశారు. ఈ కా ర్యక్రమంలో అనాథ గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్, నాయకు లు సిద్ధగోని జగదీశ్‌గౌడ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అఖిలాండేశ్వరి నగర్ కార్యవర్గం..

వనస్థలిపురం, జనవరి 29 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అఖిలాండేశ్వరినగర్ కాలనీ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వి.సోమేశ్వరరావు, ప్రధా న కార్యదర్శిగా సీబీఎస్ రాజు, ఉపాధ్యక్షుడిగా కె.గణేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి.శారద, కోశాధికారిగా శేఖర్, కార్యవర్గ సభ్యులుగా వి.మీ నాక్షి, రఫీ, ఆనందరావు, శ్రీకాంత్, శాంతరాజులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సోమేశ్వరరావు మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఇసుక క్వారీల్లో అక్రమాలను అరికట్టండి

టీజీఎండీసీ కార్పొరేషన్ ఎండీకి వినతిపత్రం సమర్పిస్తున్న తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

మన్సూరాబాద్, జనవరి 29: ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టాలని కోరుతూ బుధవారం తెలంగాణ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీకి తెలంగాణ ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీఎండీసీ అధికారికంగా లోడింగ్ నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. లోడింగ్, ఎక్స్‌ట్రా బకెట్, జేసీబీ, పార్కింగ్ పేరుతో మొత్తం రూ.10 వేలు అక్రమంగా వసూలు చేస్తూ లారీ యజమానులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుర్వి యాదయ్య, నర్రి వెంకన్నకురుమ, ఎస్.రాజుగౌడ్, కె.శేఖర్‌రెడ్డి, నర్రి లింగయ్య, బి.భగవంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల్లో అక్రమాలు జరిపేందుకు కుట్రలు

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు



బీసీ ఫెడరేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు, తదితరులు

మన్సూరాబాద్, జనవరి 29: రవీంద్రభారతిలో ఇటీవల నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల నిర్వహణ బిల్లుల్లో అక్రమాలు జరిపేందుకు కొందరు నాయకులు చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆధ్వర్యంలో పలువురు బీసీ ఫెడరేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయిలమల్లు మాట్లాడుతూ ..గత సంవత్సరం 2024, జనవరి 11న నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల కోసం ప్రభుత్వం 6 లక్షలు మంజూరు చేయగా.. కుల సంఘాల నాయకులకు తెలియకుండా తమకు అనుకూలంగా బిల్లులు పెట్టుకుని లబ్ధిపొందారన్నారు. ఈ సంవత్సరం ఓబన్న జయంతి ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ. 8 లక్షలు మంజూరు చేయగా.. గతంలో మాదిరిగా ఇష్టం వచ్చినట్లుగా బిల్లులు పెట్టుకుని నిధులను మంజూరు చేయించుకోవాలని కుట్రపన్నుతున్నారని తెలిపారు. కమిటీ సభ్యులందరూ కలిసి తీర్మానం చేసిన అనంతరమే బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేశ్, కోశాధికారి గండికోట కుమార్, ఉపాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు కొడదల శ్రీను, ఉపాధ్యక్షుడు బోదాస్ నర్సింహ, హయత్‌నగర్ మండల అధ్యక్షుడు మక్కల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై విద్యార్థులు ఆసక్తి చూపాలి

కందుకూరు, జనవరి 29 : క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు, కందడి శ్రీరామ్ తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖేలో భారత్‌లో భాగంగా ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మండల వ్యాప్త క్రీడలను నిర్వహించారు. క్రీడలను ప్రారంభించిన వారు మాట్లాడుతూ, యువత దేశానికి పట్టుకొమ్మలని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. నిమ్మ అంజిరెడ్డి, పృథ్వీజీ, శివకృష్ణ, వెంకటేశ్, భాను ప్రసాద్, జ్యోతి ప్రసాద్, అమరేందర్, నర్సింహ, దినేశ్, అభిరామ్, జగన్, చందు పాల్గొన్నారు

వర్షాధారిత వ్యవసాయమే మేలు..

- సాగు రంగంలో మరిన్ని ఆవిష్కరణలు అవసరం
- ఐసీఏఆర్ డైరెక్టర్ హిమాన్సు పాఠక్

సదస్సుకు హాజరైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రతినిధులతో ఐసీఏఆర్ (న్యూఢిల్లీ) డైరెక్టర్ హిమాన్సు పాఠక్, క్రీడా డైరెక్టర్ డాక్టర్ వీకే సింగ్, తదితరులు

సైదాబాద్, జనవరి 29 : ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో వర్షాధారిత వ్యవసాయమే ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని ఐసీఏఆర్ (న్యూఢిల్లీ) డైరెక్టర్ హిమాన్సు పాఠక్ అన్నారు. సంతోష్‌నగర్‌లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం (క్రీడా), ఇండియన్ సొసైటీ ఆఫ్ డ్రైలాండ్ అగ్రికల్చర్ (ఐసీఏఆర్) సంయుక్తాధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'వర్షాధారిత వ్యవసాయం–స్థితిస్థాపకత స్థిరమైన జీవనోపాధికి మార్గాలను నిర్మించడం'అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న రెండవ అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మానవాళి ఆహారం, ఆరోగ్యం, జీవనోపాధి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నాయని, దీంతోపాటు భాతర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి వర్షాధారిత వ్యవసాయమే ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి, అవసరమైన పరిజ్ఞానం, పరిశోధనలు ఎంతో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి పరిశోధకులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. వర్షాధార వ్యవసాయమే భావితరాల మనుగడ, ప్రకృతి వనరుల పరిరక్షణ చర్యలపైనే ఆధారపడి ఉందన్నారు. భూసార పరిరక్షణ, నేల శాశ్వతంగా నిర్జీవమైతై పునరుద్ధరణ ఎవరి తరం కాదని, అందుకోసం సమగ్ర జల, భూ నిర్వహణ విధానాలు, సేంద్రియ సాగు పద్ధతులే రాబోయే ఈ ముప్పును నియంత్రిస్తాయని తెలిపారు. ప్రకృతిని సంరక్షించుకోవడం కోసం అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపు, కాలుష్య కట్టడి, వాననీటి సంరక్షణ, సహజ వనరుల వినియోగం హేతుబద్ధంగా ఉండాలన్నారు. వర్షాధారిత వ్యవసాయంలో ఎదురవుతున్న వివిధ ఒత్తిళ్లు, సమస్యలను అధిగమించడంలో రైతులకు ఉపయోగపడే సాంకేతిక టెక్నాలజీ, ఆధునీకరణ వ్యవసాయంపై మెరుగైన పరికరాలు అందుబాటులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

క్రీడా డైరెక్టర్ డాక్టర్ వీకే సింగ్ మాట్లాడుతూ.. భావితరాల మనుగడ, ప్రకృతి వనరుల రక్షణ అనేవి మనం చేపట్టే చర్యలపైనే ఆధారపడి ఉన్నాయని, వ్యవసాయంలో సేంద్రియ సాగు పద్ధతులే ఈ ముప్పును నియంత్రిస్తాయన్నారు. ప్రకృతి వనరులను ఇష్టానుసారంగా ఉపయోగించకుండా అవసరమైన మేరకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అనంతరం ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్‌కే చౌదరి మాట్లాడుతూ ..వర్షాధారిత వ్యవసాయంలో అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీఏఆర్‌డీఏ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జేవీఎన్ ప్రసాద్, ఐఎస్‌డీఏ కోశాధికారి డాక్టర్ ఫంకజ్, వివిధ దేశాలు, పలు రాష్ట్రాలకు చెందిన 750 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అగ్రి కంపెనీలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే తీర్మానాలా..?

బడంగ్‌పేట కార్పొరేషన్‌లో ఆమోదించిన ఎజెండా అంశాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు

బడంగ్‌పేట, జనవరి 29: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో చివరిసారిగా ఆమోదించిన ఎజెండా అంశాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. ఏ డివిజన్లలో ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవు. డిసెంబర్ మాసంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పెట్టిన ఎజెండా అంశాలను జనవరి 25న ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలోనూ పెట్టినట్లు తెలుస్తోంది. చాలా వరకు యథావిధిగా కొన్ని అంశాలను చేర్చినట్లు సదురు సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో చేసిన పనులకు ఇప్పుడు తీర్మానాలు చేయడం ఏమిటన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వెంచర్ యజమానులు వేసుకున్న రోడ్లకు కూడా తీర్మానాలు చేయడం పట్ల పెద్ద దుమారం చెలరేగుతోంది. ఇంజినీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. అన్ని విభాగాలకు సంబంధించిన అంశాలను ఇంజినీరింగ్ విభాగం అధికారులే ఎజెండాలో పెట్టడం పట్ల ఇతర విభాగాల అధికారులు గుర్రుగా ఉన్నారు. కాగా.. పదవి దిగిపోయిన తర్వాత కార్పొరేటర్లు పెదవి విరుస్తున్నారు. ఈ నెల 25న కౌన్సిల్ సమావేశం అయిపోయిన తర్వాత ఎజెండాలో ఉన్న లొసుగులపై మాజీ కార్పొరేటరు ఆరోపణలు చేస్తున్నారు. కార్పొరేషన్‌లో అడ్డగోలుగా నిధులు గోల్‌మాల్ అవుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఈ విషయాలపై కొత్తగా వచ్చిన ప్రత్యేక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

అమావాస్య సందర్భంగా బుధవారం నాగోల్ మహంకాళి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ కమి టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

– ఎల్బీనగర్, జనవరి 29

అమావాస్య సందర్భంగా శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్న ప్రసాద వితరణ కమిటీ చైర్మన్ దండేటికర్ భగవత్‌జీ ఆధ్వర్యంలో చంపాపేట నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయం ఆవరణలోని చౌకధరల దుఖాణం ముందు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, కమిటీ సభ్యులు సుశీల్‌కుమార్, సంతోశ్‌లడ్డ, వెంకటేశ్ పాల్గొన్నారు. – చంపాపేట

ఆర్టీసీ డ్రైవర్లు మార్గదర్శకులుగా నిలువాలి

ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు, పోలీసులు

హయత్‌నగర్, జనవరి 29 : రోడ్లపై తిరుగుతున్న వాహనాలకు ఆర్టీసీ డ్రైవర్లు మార్గదర్శకులుగా నిలువాలని ట్రాఫిక్ సీఐ శ్రీశైలం సూచించారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో హయత్‌నగర్ డిపో–1లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరితతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ డ్రైవర్ మద్యపానం సేవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తున్నారని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, ఓవర్‌టేక్ చేయకుండా, సెల్‌ఫోన్ మాట్లాడకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ మిగతా వాహనదారులకు మార్గదర్శకులు కావాలని సూ చించారు. ప్రమాదాలు జరగకుండా విధులు నిర్వహిస్తున్న ఉత్తమ డ్రైవర్లకు సన్మానం చేసి అవార్డులు ప్రదానం చేశా రు. ఈ సందర్భంగా శాంతినికేతన్, గౌతమి స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి.. ఇందులో గెలుపొందిన 18 మందికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ రీజినల్ మేనేజర్లు జగన్, సుచరిత, బాబు నాయక్, డిపోల మేనేజర్లు జలగం విజయ్, శ్రీనివాస్, సహాయ మేనేజర్లు విజయకుమారి, రమాదేవి, సత్తయ్య, శ్రీనివాస్, మైస నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విజయం సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ పల్లవిరెడ్డి

ఆర్కేపురం, జనవరి 29 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భాష్యం పాఠశాల సీఈఓ చైతన్య, జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు అన్నారు. భాష్యం విద్యాసంస్థల జోన్–3కి చెందిన బ్రాంచ్‌ల మధ్య ఇంట్రా జోన్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఈ నెల 28,29వ తేదీల్లో దిల్‌సుఖ్‌నగర్ భాష్యం హై స్కూల్ మైదానంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో మూడవ జోనుకు చెందిన వివిధ పాఠశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, షటిల్‌లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. దిల్‌సుఖ్‌నగర్ విద్యార్థిని, విద్యార్థులు కబడ్డీ, షటిల్, రన్నింగ్ పోటీల్లో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పల్లవిరెడ్డి, వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

ప్రజా యుద్ధనౌక, సామాజిక ఉద్యమనేత గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని బుధవారం చంపాపేట చౌరస్తాలో ఎన్ఎస్‌యూఐ నాయకులు నిరసన తెలుపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రోహిత్ కుమార్ , చింతగింజ రంజిత్, గూడూరు గౌతంరెడ్డి, వినీత్‌రెడ్డి, మాతంగి యాదగిరి, సక్క సందీప్, నితీశ్‌రెడ్డి పాల్గొన్నారు. – చంపాపేట